Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# తెలుగు గిరిజన కథలు – జీవన చిత్రణ

ఆచార్య. ఆర్. రాజేశ్వరమ్మ
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి.
చరవాణి : 9491420180

"ఇతిహాసపు చీకటి కోణం
అట్టడుగున పడి కన్పించని
కథలన్నీ కావాలిప్పుడు
దాచేస్తే దాగని సత్యం " అని మహాకవి శ్రీశ్రీ 'దేశచరిత్రలు' కవిత లో పలికిన పలుకులు.

**ఉపోద్ఘాతం :**

తెలుగులో వచ్చిన విస్తృత సాహిత్యంలో గిరిజన సాహిత్యం ఒకటి. ఈ సాహిత్యంలో గిరిజనుల జీవితం, నమ్మకాలు, సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజనుల వృత్తిజీవనం, ప్రభుత్వాధికారుల దోపిడీని భూస్వాముల పెత్తనాన్ని, వారి బతుకుతెరువు లో కాలక్రమానుసారంగా వచ్చిన మార్పులను కొంతమంది కథకులు తమ కథల్లో ఆవిష్కరించి, తెలుగు ప్రజలకు తెలియని వారి జీవనశైలిని సాహిత్యం ద్వారా తెలియజేశారు. వారి జీవన మనుగడలో రావాల్సిన మార్పులు, వారికి దక్కవల్సిన హక్కులు, చేపట్టవలసిన చర్యలను, ప్రభుత్వ విధానాలను అవగాహన చేసుకుని, భావి సమాజ గురుతర బాధ్యత ఏమిటనే విషయాలను రేఖా మాత్రంగా తెలియజేయడమే ఈ వ్యాస ఉద్దేశం. ముందుగా గిరిజన పద నిర్వచనం, ప్రాచీన కావ్యాలలో గిరిజన ప్రస్తావనలు, సాహిత్య పరిచయం తర్వాత కథానికల్లో ఆవిష్కరించిన గిరిజన జీవిత చిత్రణను తెలుసుకుందాం. ప్రధానంగా చింతా దీక్షితులు, శిరం సెట్టి కాంతారావు, వి. ఆర్.రాసాని కథల్లో చిత్రించిన గిరిజన జీవితాన్ని వివరించడమే ఈ వ్యాస ఉద్దేశం.

**గిరిజనుల నిర్వచనం :**

నాగరిక జీవనం ఏర్పడకముందే అడవుల్లో, కొండ కోనల్లో తిరుగుతూ అక్కడ స్వచ్ఛందంగా లభించే పదార్థాలను తింటూ నిర్మల హృదయులుగా, కల్లాకపటం లేని వాళ్ళుగా సంచార జీవనం సాగించే అటవికులే గిరిజనులు. నాగరిక సమాజాలకు దూరంగా కొండ ప్రాంతాల్లో నివసించేవారు గిరిజనులు. నాగరిక సమాజం కంటే భిన్నమైన జీవితం, ఆహారపు అలవాట్లు, నమ్మకాలు, త్యాగాలను కలిగి ఉన్నారు. ఒకవేళ నాగరిక సమాజంలో కలిసి బతుకుతున్నా, మిగిలిన జనుల కంటే వైవిధ్యమైన జీవితాన్ని గడుపుతున్నారనేది స్పష్టం.

**గిరిజన జాతుల ఉనికి :**

మానవజాతి పరిణామంలో గిరిజనులు, జానపదలు, నాగరికలు అను మూడు దశలు కనిపిస్తాయి. మానవుడు సంస్కృతి పథంలో పయనించిన తీరును మూడు దశలుగా విభజించుకోవడానికి వీలుందని నాయని కృష్ణకుమారి గారు తెలియజేశారు. ఈ దశలో మొదటిది

ఆటవికత (savagery)
మోటు జీవితం (Barbarism) జానపదులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

నాగరికత (Civiligation) అని పేర్కొన్నారు. ఇందులో ఆటవిక జీవనం సాగించే వాళ్ళనే మనం నేడు "గిరిజనులని" చెప్పుకుంటున్నాము. ఆదివాసులని, అటవికులు, వనచరులని, గిరిజనులని, పర్యాయపదాలుగా కన్పిస్తున్నాయి. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు ఆంధ్రదేశంలోని గిరిజనుల్లో 33 తెగలున్నాయని పేర్కొన్నారు. చెంచు, కోయ, గోండు, భగత, గదబ, జాతవు, కమ్మర, కట్టునాయక, కొండదొర, కొండకాపు, కొండరెడ్డి, ఖోండో, కొటియ, బెంతోబరియ, కులియ, మాలి, మన్నెదొర, ముఖదొర, పొరజు, రెడ్డిదొర, రోన, సవర, సుగాలి, యనాది, ఎరుకుల, అంధ్, భిల్లు, నాయక్‌పోడ్, కోలం, పుర్ధాన్, తోటి,గౌడు, నాయకవాల్మీకి మొదలైనవి పేర్కొన్నారు.

**తెలుగు కావ్యాల్లో గిరిజనుల ప్రస్తావన :**

నన్నయ్య నుండి ఆధునిక కవుల వరకు తమ కావ్యాల్లో గిరిజనుల గూర్చి, వాళ్ళ సాంఘిక, సాంస్కృతిక జీవన విధానాన్ని గూర్చి వర్ణించడం జరిగింది.

నన్నయ ఆది, సభా, అరణ్య పర్వాల్లో వివిధ శబర, పుళింద, కిరాత, నిషాద, లుబ్ద మొదలగు శబ్దాలతో పాటు పర్వత నివాసులు, అరణ్య నివాసులు, పార్వతేయులు, మొదలైన గిరజనుల గూర్చి ప్రయోగించాడు.

పంచమాశ్వాసంలో నన్నయ ఏకలవ్యుని కథ – హిరణ్య ధన్యుడను ఎరుకల రాజకుమారుడు.

ఎర్రన అరణ్య పర్వంలో 'ధర్మ వ్యాధోపాఖ్యానము:' ఇతను మిథులా నగర నివాసి, సత్యవాది, జితేంద్రియుడు, ధర్మజ్ఞుడు, మనిషి గొప్పతనానికి గుణం ముఖ్యం కానీ కులం ప్రధానం కాదని ధర్మ వ్యాధుని వృత్తాంతం ద్వారా లోకానికి తెలియజేశాడు.

పెద్దన 'మనుచరిత్ర'లో ఎరుకల వేటను గురించి విపులంగా వర్ణించాడు.

ధూర్జటి 'శ్రీకాళహస్తిమహాత్మ్యము' లో తిన్నని కథ 130 పద్యగద్యాల్లో వర్ణించాడు.

మల్లి అనంతరాజు 'కకుస్థవిజయం'లో ఎరుకల గూర్చి వర్ణించాడు. పురంజయుడు పులి బాధను నివారించడం.

నన్నెచోడుడు 'కుమార సంభవం'లో ఆటవికుల వేషధారణ విలాసాన్ని గూర్చి మాత్రమే వర్ణించాడు.

పాల్కురికి సోమానాథుడు 'పండితారాధ్య చరిత్ర' లో వివిధ భక్తుల నడకల్ని వర్ణిస్తూ "చెంచు ధర్మాత్ముల నడకల్ని" పేర్కొన్నాడు. శ్రీ శైలమల్లన్నను దర్శించడానికి బయలుదేరిన చెంచులు మార్గమధ్యంలో దానధర్మాలు చేస్తూ సద్భక్తులై నారని అందు చెప్పబడింది. (పుటలు 237 – 238)

శాంతి పర్వంలో తృతీయశ్వాసంలో 'లబ్ధకపోతోపాఖ్యానం' కలదు. (304 నుండి 341 వరకు)

శ్రీనాధుడు శివరాత్రి మహత్మ్యంలో 'సుకుమారుని' వృత్తాంతాన్ని వర్ణిస్తూ శభర,కిరాత,భిల్ల మొదలైన గిరిజన జాతుల్ని ప్రస్తావించాడు.

హరవిలాసంలో 'కిరాతార్జునీయ' ఘట్టంలో 'అర్జునుని పరీక్షించడానికై శివుడు చెంచుగా, పార్వతి చెంచితగా వేషధారణ చేసి అర్జునుని తపోవన ప్రాంతానికి వచ్చారని, మూకాసురుడు పందిగా, ప్రమధ గణాలు చెంచులుగా మారి వచ్చారని వర్ణించాడు.

అనంతుని 'భోజరాజీయంలో' బోయవాని కథ.

పిల్లలమర్రి పినవీరభద్రుడు 'శృంగార శాకుంతలం'లో గిరిజన వేషధారణ.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కొరవి గోపరాజు 'సింహాసన ద్వాత్రింశిక'లో 8వ కథలో "చెంచుల్ని" గూర్చి వర్ణించాడు.

ఆధునిక కాలంలో వచ్చిన కథానిక సాహిత్యాన్ని గమనించినట్లయితే కందుకూరి, గురజాడ, మొదలు నేటి కాలపు వర్తమాన రచయితలు దాకా అట్టడుగున పడి కన్పించకుండా పోయిన సంఘటనలను కథలుగా చాలామంది కథకులు రాశారు. ఒకప్పుడు మైదాన ప్రాంతంలో వచ్చిన మార్పులను అభ్యుదయ రచయితలు తమ సాహిత్యంలో ప్రతిబింబిస్తే, మెట్ట, కొండ ప్రాంతాల్లోని ప్రజల దోపిడీని వారి జీవన విధానంలో వచ్చిన మార్పులను 1927లో చింతాదీక్షితులు గిరిజనుల గురించి, మార్క్సిస్టు దృక్పథంతో తమ సాహిత్యంలో ప్రతిబింబించారు. అలాగే ఆర్థిక, సరళీకరణ విధానాలు, ప్రపంచీకరణ ప్రభావంతో 90వ దశకం నుండి సమాజంలో వృత్తి జీవనంలో, ఆలోచన విధానంలో మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులను, ఆధునిక కథకులు తమదైన పద్ధతిలో ఆవిష్కరించారని అర్థంచేసుకోవచ్చు.

**గిరిజన కథలు :**

గిరిజనులు జీవన సరళిని, సంస్కృతిని,ఆటవిక ఉత్పత్తులను ఉపయోగించుకోవడం పోడు వ్యవసాయం, వారి జీవనంలోని సాధక బాధలను తెలుగు కథకులు చక్కగా తమ కథల్లో చిత్రించారు. ఈ కోవలో తొలి గిరిజన కథకుడిగా చింతాదీక్షితులను చెప్పుకుంటారు. వీరు 1925లో వెలువరించిన 'ఏకాదశి' సంపుటిలో 'చెంచు దంపతులు', 1946లో 'దాసరిపాట' కథల సంపుటిలో 'చెంచురాణి', 1956 సుగాలి కుటుంబం అనే కథలు చెంచుల, సుగాలీల, దాసరుల జీవనవిధానాన్ని, బ్రతుదెరువు పోరాటాన్ని చిత్రించిన కథలు.

'చెంచు దంపతులు కథ' నల్లమల కొండల్లో చెంచుగూడెంలో జీవిస్తున్న లింగడు – ఈరమ్మ అనే దంపతుల జీవనం బాల్యం మొదలు గృహస్థ జీవనంలో వారు అడవి మీదనే ,అడవి వస్తువులు ,తేనె, దుంపలతో జీవించారో చిత్రిస్తుంది. వారి జీవన భృతికి ప్రభుత్వం ఎలాంటి భరోసాను కల్పించి వారి వస్తువులను తీసుకుని డబ్బులు ఇచ్చేదో ఆ ధనముతో వారు బియ్యం, ఉప్పు వంటి వస్తువులు, బట్టలు, విల్లులు, కొమ్ములు కొనే వాళ్ళని, ఆవులు, బర్రెలు వీరి ఆస్తి అని తెలిపారు. 1920వ దశకంలో చెంచుల జీవన భృతిని ఇది చక్కగా చిత్రించింది.

పుష్కలంగా తిండి బెట్టగల అడవులకు పిల్లలై జంతువులు, చెంచువాళ్ళు, ఇతర అడవి మనుషులు జన్మించారు. జంతువులకు కడుపు నిండా తిండి దొరుకుతుంది. ఆ అడవి కడుపున పుట్టిన మానవులకు తిండి లేదని, ఇది తోటి మానవుల దౌర్జన్యమని తెలియజేశారు దీక్షితులు. అలాగే వీరి మరో కథ దాసరి పాట'. ఇందులో భిక్షుక వృత్తిని అవలంభించే ఒక తెలగ దాసరి కడుపు నింపుకోవడంలో ఎదుర్కొన్న ఇబ్బందులను, అవమానాలను ఆకలి మంటలను హృదయ విదారకరంగా చిత్రించారు. ఒకప్పుడు మన తెలుగు సమాజంలో భట్రాజులు, దాసరులు, జంగములు, సాతానులు, వీధి భాగవతులు మొదలైన వారు విద్యావంతులు కాకపోయినా తమ సర్వసౌఖ్యాలను పరిత్యజించి, ఊరూరా తిరుగుతూ దేశంలోని అజ్ఞానమును ఒక విధంగా ఎలా పోగుడుతున్నారో, ప్రజల్ని ఎలా చైతన్యవంతులు చేస్తున్నారో, చక్కగా తెలియజేశారు. నిజానికి మీరు ముద్రాక్షర శాలల కన్నా, వీరే ఎక్కువగా అజ్ఞానాన్ని పోగొట్టడానికి వీరి కథలే ఎంతో ప్రయోజనమని సమాజానికి వెలకట్టలేని మేలు చేశాయని తెలియజేశారు. తెలగపాపడు కోడిపుంజు కథను చెప్పడంలో ముఖ్యంగా యుద్ధ వర్ణనలో చూపే ఉత్సాహం ఆరోజు దాసరి చూపలేకపోవడం, దాని ప్రభావం వలన తన ఆకలిమంటను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

తీర్చుకోలేకపోవడం, ఆ దయనీయ స్థితిలో ఎలా తన ఒక్కగానొక్క కొడుకును సైతం కోల్పోయాడో హృదయం ద్రవించేరీతిగా మన మనస్సును పిండివేసే గాథ. తెలగపాపడు 'బొబ్బిలి కథ తిమ్మరాజు కథ, కోడిపుంజు కథ, సర్వాయి పాపడి కథ, కామమ్మ, కాంబోజి రాజు కథ, చెంచు కథ మొదలైన. అనేక కథలను రసవత్తరంగా పాడగల నైపుణ్యవంతుడని వారికి ఒక తాంబ్రా, ఒక గుమినీ, ఒక జత అంజలులు మాత్రమే వారి ఆస్తి అని, అతని ఆశయం ఎప్పుడు తెలుగు దేహములను పదములు పాడి పులకలెత్తించడమేనని, ఇలాంటి నైపుణ్యవంతుల భిక్షుకుల జీవితాలు ఎలా రోడ్డున పడ్డాయో చిత్రించాడు.


'చెంచురాణి' కథలో నల్లమల అడవులు, కర్నూలు జిల్లాలోని చెంచుగూడెంలో స్వాతంత్ర్యం రాకముందు జరిగిన వాస్తవికతకు అతి దగ్గరకు ఉన్న చారిత్రక నేపథ్యంతో రాసిన కథగా చెప్పుకోవచ్చు. చెంచుల ఆచార వ్యవహారాలు, నాయకత్వ తీరుతెన్నులు, చెంచురాణి జీవితంలోని ఘట్టాలు చాలా చక్కగా వివరించాడు. 'సుగాలి కుటుంబం' లో కరువు సృష్టించిన విలయం, కుటుంబం చిన్నాభిన్నమై వారి జీవితాలు ఎలా దుర్భరమైపోయాయో ఆవిష్కరించారు. కథక చక్రవర్తి చింతాదీక్షితులు గారి పైమూడు కథలను పరిశీలించినట్లయితే చెంచుల జీవన పరిణామంలో వచ్చిన మార్పులు స్పష్టంగా అవగతమవుతున్నాయి. ఒకప్పుడు అడవి సంపద పైనే ఎలా సంతోషంగా నిండైన జీవితాన్ని గడిపేవారో, ఆ తర్వాత పరిణామాల వలన భిక్షుక గాయకులు జీవనం ఆదరణ లేక రోడ్డున పడింది మనకు అవగతమౌతుంది.

చివర పొట్టకూటికోసం అడవి తల్లిని నమ్ముకున్న సుగాలి కుటుంబం, ఎలా జైలుపాలయ్యిందో బిడ్డలు ఆకలికి తాలలేక, ఇంటి నుండి దూరమై ఆ కుటుంబం చిందరవందరగా మారి పతనమైందో వివరించడం చింతాదీక్షితుల వారి పరిశోధనకు, వారికి చెంచులతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని చెప్పుకోవచ్చు.

గిరిజనులైన కోయ, కొండరెడ్లు, ఎరుకల, యానాది, తెగలకు సంబంధించిన జీవితాన్ని కథల్లో ఆవిష్కరించిన మరొక రచయిత శిరం సెట్టి కాంతారావు. వీరి 'మట్టితాళ్లవల', 'రాళ్ళమేకలు' మొదలైన కథాసంపుటుల్లో ఎక్కువగా గిరిజన జీవితాన్నే చిత్రించారు. ఈ తెగల ప్రజలు ప్రభుత్వాధికారుల పన్నాగాలకు, నాగరిక సమాజ స్వార్థానికి ఎలా బలైపోతున్నారో, ప్రభుత్వ నియమ నిబంధనల పట్ల అవగాహన లేక, చేతిలో చిల్లిగవ్వలేక, అన్యాయంగా, అధర్మమని నిలదీసే ధైర్యంలేక, వ్యాపారస్తుల, పోలీసుల దురాగతాలకు, స్వార్థానికి, లంచగొండితనానికి, దోపిడికి ఎలా గురి అవుతున్నారో వివరించేవే ఈ కథలు.

'రాళ్ళ మేకలు' కథలో వ్యాపారుల దోపిడీని చిత్రించారు. ' పోరువనం'లో, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిరాశ్రయులైన గిరిజనుల గురించి, 'ఉమ్మెత్త పూలు'లో ప్రాజెక్టు నిర్మాణం, పరిశ్రమల నుండి వచ్చే కలుషిత నీరు వలన మత్స్యకారుల జీవితాలు ఎలా నష్టపోతూన్నాయో, చేపల వేటకు వెళ్ళినపుడు నిద్రను ఆపుకోవడానికి వారు పాటించే పద్ధతులను ఈ కథలో వివరించారు. నాగరికులమని జబ్బలు విరుచుకొని బ్రతుకుతున్న మానవుల, అనాగరిక, పాశవిక చర్యలను ఈ కథ ప్రతిఫలింపచేసింది.

గిరిజన, సంచార, యాచక కులాలవృత్తులను భాషనూ, సంస్కృతుల్ని సామాజిక అధ్యయనాలుగా కథల్లో రికార్డు చేసిన మరొక ప్రసిద్ధ కథకులు డా॥ వి.ఆర్ రాసాని గారు. వీరు "నల్లపూసలు" కథలో (గువ్వలోళ్ళనాంచారి) ,ఎరుకల స్త్రీ వివాహ వ్యవస్థకు సంబంధించిన కథ. ఇందులో నాంచారి మూడు పెళ్లిళ్ళు చేసుకుంది. తమ కులంలోని మగవాళ్లు మొలకు మొల్తాడు మార్చుకున్నట్లు ఆడదాన్ని మార్చే మగవాళ్ళను ఏవగించుకుంటుంది నాంచారిలో వ్యవస్థ ధర్మము వ్యక్తి ధర్మం సమరసించిన ఏకత్వపు వెలుగు కనిపిస్తుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(3), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అలాగే 'వేట' కథలో ఒకప్పుడు 'ఊసుళ్ళ వేట' ప్రత్యేకతను, అందులో వెంకటస్వామిని పాము కరవడం, పామేరు తిని ఆ నిమిషానికి విరుగడును గుర్తించి సకాలంలో వేసుకుని ప్రమాదం నుండి బయటపడతాడు. కానీ శరీరం నిండా విషాన్ని కప్పుకున్న మానవుడు, ప్రపంచీకరణ పాముల కన్నా ప్రమాదమని, వీరి విషపు చేష్టలకు విరుగుడు మందు లేదనే సత్యాన్ని ఆవిష్కరించారు.

'పయనం' కథలో ఫారెస్ట్ ఆఫీసర్లు, గార్డ్లు, అడవి జంతువులు నాశనమైపోతున్నాయనే నెపంతో గిరిజనులను అడవి నుండి తరిమి వేయడం వారు అడివిని వదిలి పట్నంలో పిన్నీసులు, సూదులు, పూసల దండలు అమ్ముకుంటూ అరకొర కడుపుతో ఆకలి బాధలతో భద్రతలేని బతుకును ఎలా జీవిస్తున్నారో చక్కగా ఆవిష్కరించారు.

ఈ విధంగా మూడు ప్రాంతాల కథకులు ఆంధ్రదేశంలోని భిన్న ప్రాంతాలలో జీవిస్తున్న గిరిజనుల జీవితాలను తమ కథానికల ద్వారా ఆవిష్కరించి వారికి జరగాల్సిన, కల్పించాల్సిన సౌకర్యాలను, భద్రతను అది వైయుక్తికంగాను, సాంఘిక పరంగా, ప్రభుత్వపరంగా తీసుకోవల్సిన చర్యలను, అనుసరించాల్సిన విధి విధానాలను కథల ద్వారా ఆవిష్కరించి మంచి సందేశాన్ని ఇచ్చారు. వీరు ఎదుర్కొనే దుర్మార్గాలు మాన,ప్రాణాలు, దోపిడీ, కేసుల బణాయింపు మొదలైన వాటి ద్వారా ఆధునికోత్తర కాలంలో అభివృద్ధికి నోచుకోక అలానే ఉన్నారనే సత్యాన్ని ఆవిష్కరించారు. నాగరిక సమాజంలో వెలుగులోకి రాని విషాదగాథలు అన్నీ సాహిత్యపు చరిత్ర పుటల్లోకి ఎక్కాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, దుర్మార్గులు తొక్కిపెట్టిన వీరి అభివృద్ధి దోపిడీని వెలుగులోకి కథల రూపంలో ప్రపంచానికి తెలియాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రహించవచ్చు చరిత్రతో పాటు సాహిత్యం కూడా ఒక నాగరికత అభివృద్ధి పరిణామానికి ఆకరాలుగా ఉపయోగపడతాయని అర్థం చేసుకోవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. చింతా దీక్షితులు సాహిత్యం – 2 –
(నవచేతన పబ్లిక్ సింగ్ హౌస్ హైదరాబాద్ 2015 )

2. రాసాని. వి .ఆర్. సంపాదకత్వం తెలుగు కథ ÷దళిత, మైనారిటి, గిరిజన బహుముక జీవితం (విజయవాణి ప్రింటర్స్ 2012)

3.శిరం శెట్టి కాంతారావు –మట్టి తాళ్ళవల కథల సంపుటి
( శ్రీ వేదగిరి కమ్యూనికేషన్ హైదరాబాద్)

4. గోన నాయక్ – తెలుగు గిరిజన సాహిత్యం
(తెలుగు అకాడమీ హైదరాబాద్ 2012)

5. చెంచయ్య పులి – తెలుగు కథానిక గిరిజన జీవితం
( పిహెచ్. డి పరిశోధనా గ్రంథం 2025 ఎస్వీయూ).